

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 01 2023 | www.navatelangana.com

భారీగా నగదు పట్టివేత

- శంకర్‌పల్లిలో రూ.కోటీ రెండు లక్షలు స్వాధీనం
- చందానగర్‌లో రూ.69లక్షలు లభ్యం
- విస్తృతంగా సాగుతున్న తనిఖీలు

3లో...



కోల్డ్ స్టోరేజ్‌లపై ఎక్సైజ్ దాడులు

- 30 టన్నుల నల్ల బెల్లం స్వాధీనం
- రూ.కోటీ 20 లక్షల విలువ ఉంటుందని అంచనా

7లో...





అభివృద్ధికి పట్టం కట్టండి

- అన్నిరంగాల్లో మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి
- మహేశ్వరంలో జరిగిన గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరం నియోజక వర్గం అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధి చేసిన వారికే మళ్లీ పట్టం కట్టాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం పోతర్ల బాబయ్య ఫంక్షన్‌లో జరిగిన గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితాహరినాథెడ్డితో కలిసి మంత్రి హాజరయ్యారు. మహేశ్వరం చౌరస్తా వద్ద బారీ క్రేన్ సహాయంతో గొల్లకురుమలు మంత్రికి బారీ పూల మాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణకు సీఎం కేసీఆర్ ఒక వెన్నముక లాగా పనిచేస్తున్నారని అన్నారు. తెలంగాణ

మిగతా 2లో...

ఏకతాటిపైకి..

కాంగ్రెస్ రెండో జాబితా విడుదల తరువాత అసంతృప్తులు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. మహేశ్వరం నియోజకవర్గం కూడా ఈ కోవలోనిదే. ఇక్కడ పార్టీ కిచ్చన్నాగారి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్)కు టికెట్ కేటాయించడంతో టికెట్ ఆశించి భంగపడ్డ వారు తమ నిరసన వ్యక్తం చేశారు. అయితే వీరందరినీ బుజ్జగించడంలో కేఎల్‌ఆర్ సక్సెస్ అయ్యారు. అసంతృప్తులతో మాట్లాడి వారందరినీ ఏకతాటిపైకి తెచ్చారు. అందరం కలిసి పార్టీ కోసం పనిచేయాలని, పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని వారిలో ఒకడినై పనిచేస్తానని అసంతృప్తులకు భరోసానిచ్చారు. అందరూ ఏకతాటిపైకి రావడంతో స్థానిక క్యాడర్‌లో జోష్ పెరిగింది.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



- అసంతృప్తుల బుజ్జగింపులో కేఎల్‌ఆర్ సక్సెస్
- మహేశ్వరంలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రయాణం
- బీఆర్ఎస్, బీజేపీల్లోని అసంతృప్తులతో కేఎల్‌ఆర్ మంతనాలు
- హస్తం శ్రేణుల్లో పెరిగిన జోష్

నేడు షాద్‌నగర్‌కు రాహుల్ రాక

నవతెలంగాణ-షాద్‌నగర్

షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం పర్యటించనున్నారు. షాద్‌నగర్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ తరపున ప్రచారంలో పాల్గొననున్నారు. సాయంత్రం ఆరు గంటలకు షాద్‌నగర్ పట్టణంలో కేశంపేట చౌరస్తా రో డ్డు నుంచి మెయిన్ రోడ్డు మీదుగా చౌరస్తాకు రాహుల్ చేరుకుంటారు. అక్కడ నిర్వహించే సభలో రాహుల్ మాట్లాడనున్నా రు. ఈ సభకు నియోజకవర్గంలోని పార్టీ ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, భారీగా తరలిరావాలని షాద్‌నగర్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కోరారు.

సి విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



- కోడ్ ధిక్కారణపై ఫిర్యాదులు ఇవ్వాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలీకేరీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

శాసన సభ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు 'సి-విజిల్‌యాప్'ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయ భ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అందుకే ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సి-విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైనా సరే సివిజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

మిగతా 2లో...

కరెంట్ కష్టాల ప్రభుత్వం మనకొద్దు

- నిరంతరం కరెంట్ అందజేసే బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వండి
- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

7లో...



పార్టీ టికెట్ నాకే ఇవ్వాలి



- కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి
- కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించాలి
- ప్రజల్లో లేని వారికి టికెట్లు సరికాదు
- కరోనా కష్టకాలంలో కనిపించని వారికి టికెట్లా..?
- ఇబ్రహీంపట్నంలో భవిష్యత్ కార్యాచరణపై సమావేశం

8లో...

'ఎన్ని' కళలు



పరిగి : పరిగి పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డి తరపున ఆయన సతీమణి ప్రతిమారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె చిన్నారిని ఎత్తుకుని లాలించి, వృద్ధురాలతో ముచ్చటించి ఓటర్లను ఆకట్టుకున్నారు.

ఏకతాటిపైకి..

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్‌కు కంచుకోట. 2014 స్వల్ప ఓట్లతో ఓడిపోయిన కాంగ్రెస్, 2018లో బీఆర్ఎస్‌పై విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన మంత్రి సబితాఇంద్రారెడ్డి రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాల దృష్ట్యా కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరింది. అప్పటి నుంచి కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వం లేకుండా పోయింది. స్థానిక నాయకత్వం ఉన్నప్పటికీ అధికార పార్టీకి పోటీగా నిలబడి.. తలబడే శక్తియుక్తులు ఉన్న నాయకత్వం లేకపోయింది. దాంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొంత అభద్రత భావం ఉండేది. మహేశ్వరంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి ఢీకొట్టే స్థాయి కాంగ్రెస్‌కు లేదన్న భావనలో ఉన్నారు. దానిని తిప్పికొట్టేందుకు అధిష్టానం పక్కప్లాన్‌తో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్‌ను రంగంలోకి దింపింది.

మహేశ్వరంతో ఏలాంటి సంబంధాలు లేకపోయినప్పటికీ.. రాష్ట్ర రాజకీయాల్లో ఆయనకున్న ఇమేజ్ పనిచేస్తాదన్న భావనలో అధిష్టానం కేఎల్ఆర్‌ను బరిలో నిలిపింది. అయితే ఆయనకు టికెట్ ఇవ్వడాన్ని స్థానిక నేతలు వ్యతిరేకించారు. బహిరంగంగానే పార్టీపై విమర్శలు చేశారు. దీన్ని గమనించిన కేఎల్ఆర్ 'నేను కేవలం అభ్యర్థిని కాకపోయినా.. అధిష్టానం పంపిస్తే వచ్చిన నాయకుడిని తప్ప మీ మీద పెత్తనం చేలాయించే వ్యక్తిని కాదు.. ఇక్కడ మీరే బాస్.. మీ నిర్ణయ మేరకు పనిచేస్తా.. అందరం ఐక్యగా పోరాడాలి కాంగ్రెస్‌ను గెలుపించుకోవాలి' అని కేఎల్ఆర్ అసంతృప్తులను బుజ్జగించారు. అసంతృప్తులను మచ్చిక చేసుకునే విషయంలో కేఎల్ఆర్ విజయం సాధించారు. కేవలం పారిజాతనర్సింహ్మారెడ్డి వర్గం తప్పా మిగా వారంతా ఏకతాటిపైకి వచ్చినట్టు తెలుస్తోంది.

కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

అసంతృప్తులు ఏకతాటిపైకి రావడంతో కాంగ్రెస్ క్యాడర్‌లో జోష్ పెరిగింది. మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్ రాజకీయ వ్యూహం కాంగ్రెస్ శ్రేణులను ఉత్సహ పరుస్తోంది. టికెట్ ఆశించి భంగపాటుకు గురైన నాయకులకు భరోసా కల్పించి పార్టీ కోసం పనిచేయాలని వారిలో ధైర్యం నింపడంలో కేఎల్ఆర్ విజయం సాధించారు. ఆ విజయ ఫలితాలు ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను ఇవ్వనున్నాయని ఆ పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్, బీజేపీ అసంతృప్తులతోనూ మంతనాలు

బీఆర్ఎస్, బీజేపీ అసంతృప్తి నాయకులతో కేఎల్ఆర్ ప్రత్యేకంగా భేటి అయ్యారు. తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇటీవల దేవేందర్‌గౌడ్ ఇంటికి వెళ్లిన కేఎల్ఆర్ తమకు మద్దతు కోరారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కేఎల్ఆర్ అంతర్గత చర్చలు జరుపుతున్నారు. మంత్రిపై అసంతృప్తిగా ఉన్న నాయకులను మచ్చిక చేసుకోవడం కోసం కేఎల్ఆర్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.



అభివృద్ధికి పట్టం కట్టండి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి సీఎం కేసీఆర్‌ను కాపాడు కోవాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. గొల్ల కురుమలు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని అన్నారు. కుల వృత్తులకు సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. హైదరాబాద్ నడిబొడ్డున వంద కోట్లు పలికే చోట కురుమ భవనానికి రూ.5 కోట్లు కేటాయించారు. గొర్రెలను మెపుకోవడానికి స్థలాన్ని కేటాయించే అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు. బీజేపీ గ్యాస్ ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తుందని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే వంట గ్యాస్ను రూ. 4 వందలకే అందజేయనున్నామని ఆమె తెలిపారు. రైతు బంధు సాయాన్ని త్వరలోనే రూ. 18 వేలు ఎకరానికి అందించనున్నట్టు ఆమె అన్నారు. 93 లక్షల మంది రేషన్ కార్డు దారులకు రూ. 5 లక్షల బీమాతో ధీమాను కల్పి స్తామన్నారు. రాబోయే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి తనను మళ్లీ గెలిపిం చాలని కోరారు. జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి మాట్లా డుతూ.. మహేశ్వరం నియోజక వర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న పను లు చరిత్రలో నిలుస్తాయని అన్నారు. గొల్ల కురుమలు మంత్రి సబితా ఇంద్రారెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని అన్నారు. అంతకుముందు జరిగిన ఓ కార్యక్రమంలో ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య, నియోజక వర్గం కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, వెంకటేశ్‌యాదవ్, బురమోని నర్సింహయాదవ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ధిల్అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ పొల్కం బాలయ్య, ఎంపీటీసీ కుమారి రాయప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్, ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

సి విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందనీ తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కండ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సివిజిల్ యాప్ సురక్షితమైనదనీ, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదన్నారు. ఇంగ్లీష్ లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించవచ్చని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రజలు సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

సాక్ష్యం యాప్..

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వికలాంగులకు సాక్ష్యం అనే ఒక యాప్ తయారు చేసిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా వివిధ రకాలైన సేవలు పొందుటకు అవకాశం కల్పించినట్టు వివరించారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఓట్ల ముచ్చట్లు

ఉపాధి

ఎన్నికల పండుగ మొదలైంది
ఉపాధికి కొదవవేముంది
జెండా కుట్టే దర్జీకి ఉపాధి
రంగులద్దె పెయింటర్‌కూ ఉపాధి
జెండా మోసే కూలీకి ఉపాధి
జేజేలు పలికే కార్యకర్తకూ ఉపాధి
బోనం ఎత్తే మహిళకు ఉపాధి
హారతి పట్టే అక్కకు ఉపాధి
ప్రచార రథ సారథికి ఉపాధి
ఆ రథంపై గజ్జకట్టి ఆడే
కళాకారుడికి ఉపాధి
కులానికి ఉపాధి
మతానికి ఉపాధి
కోకొల్లాలుగా ఏర్పాటైన
సంఘాలకు ఉపాధి
ఇదంతా కేవలం
'ఎన్ని' కాలం మాత్రమే..
ఆ తరువాత మిగిలేది శూన్యమే..
బతుకును మార్చాల్సిన ఎన్నిక
ఒకపూట ఉపాధికి దీపిక
ప్రజాస్వామ్యమా వర్ధిల్లు..
'ఓటు' వజ్రాయుద్ధమై విరాజిల్లు..!

- అజయ్ కుమార్

రాజేంద్రనగర్ బీఆర్ఎస్ కంచుకోట



- ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కి కంచుకోట అని, ఇక్కడ ఇతర పార్టీలకు స్థానం లేదని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి పార్టీని గెలిపిస్తారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం పద్మశాలి పురానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రాజేంద్రనగర్ నియోజకవర్గం శర వేగంగా అభివృద్ధి జరిగిందని ఆయన తెలిపారు. పార్టీ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అమలయ్యాయని ఆయన అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. నియోజకవర్గంలో తను చేసిన అభివృద్ధి చూసి ప్రజలు నాలుగో సారి తనను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌గౌడ్, మసన వెంకటేష్, ఎల్లప్ప రఘు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మద్దతు :

కాటేదాన్‌లోని టీఎల్ఎం గార్డెన్‌లో జరిగిన ఆర్యవైశ్య సంఘ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలిపించడానికి కృషి చేస్తామని వారు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, లక్ష్మయ్య గుప్తా, బుచ్చయ్య గుప్తా, సోమ శ్రీనివాస్ గుప్తా, అనంతం, తదితరులు పాల్గొన్నారు.



అభ్యర్థి ఎవరైనా గెలుపు కోసం పనిచేయాలి

- బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కారుకొండ ప్రదీప్



నవతెలంగాణ-శంషాబాద్

పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల గెలుపు కోసం బీజేపీ శ్రేణులు కలిసి కట్టుగా కృషి చేయాలని బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కారుకొం డ ప్రదీప్ అన్నా రు. మంగళవారం ఆయన శంషాబాద్ మండల పరిధిలోని ముచింతల్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ అంతర్గత వర్గ పోరు గెలుపు ఓటములపై తీవ్ర ప్రభావం చూ పే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పార్టీ బరిలో నిలిపి అభ్యర్థులను బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. అధిష్టాన నిర్ణయాన్ని అందరూ ఆమోదించి బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. వర్గ పోరుకు తావివ్వకుండా అధిష్టానం నిర్ణయాన్ని అందరూ గౌరవించాలన్నారు. రాష్ట్రంలో పార్టీ అంతర్గత కలహాలు కుమ్ములాటలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని, కార్యకర్తలంతా గ్రామ గ్రామానా ప్రచారం చేసి అభ్యర్థిని గెలిపించాలని సూచిం చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచక పాలన గురించి ప్రజలకు వివరించాలని కోరారు.

శంషాబాద్‌లో ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-శంషాబాద్

రాష్ట్రంలో జరగబోతున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ దొడ్డి తొండుపల్లి గ్రామం వరకు శంషాబాద్ పోలీస్ స్టేషన్ పోలీసులు, సీఐఎస్ఎఫ్ జవాన్లు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ ఏసీపీ రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలో విషయంలో సహకారం అందించాలని కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో శంషాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ ఏ. శ్రీధర్‌కుమార్, ఎస్ఐ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభబాయి పటేల్ జయంతి



నవతెలంగాణ-శంషాబాద్

భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభ భాయి పటేల్ జయంతి వేడుకలు శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల శాఖ అధ్యక్షులు చిటికెల వెంకటయ్య పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ స్ఫూర్తితో యువత దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నాయకులు వడ్డే చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కొండ రాజ్ కుమార్‌గౌడ్, లక్షయ్యయాదవ్, కారుకొండ ప్రదీప్, బీ. రవీందర్, రాజు వెంకటేష్ చారి, శ్రీధర్ రెడ్డి, నందు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రౌడీ రాజకీయం మానుకోవాలి

- కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం
- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత బహదూర్ నాయక్



నవతెలంగాణ-మంచాల

బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తొమ్మిదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి హత్య రాజకీయాలు జరుగలేదన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో హత్య రాజకీయాలను ప్రేరేపిస్తుందనీ,ఈ రౌడీ రాజకీయం మానుకోకపోతే గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ రోజు ఎన్నికలు వస్తాయి, రేపు పోతాయి కానీ మనుషులు శాశ్వతం కాదన్నారు. రాజకీయంగా అనేక అంశాలపై సైద్ధాంతిక పరంగా మాట్లాడుకోవచ్చునీ, భావాలపై కూడా చర్చించుకోవచ్చు, కానీ భౌతిక దాడులు చేయడం కాంగ్రెస్ వాళ్లకు వందేండ్ల చరిత్ర ఇదే నేర్పిందా అని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అహింస వాతావరణం పెంపొందిస్తే, సీఎం కేసీఆర్ కట్టుదిట్టమైన ప్రణాళిక చేపట్టారని అన్నారు. ముఖ్యంగా పదవులు ఎవరికీ శాశ్వతం కావని, భౌతిక దాడులు మానుకోవాలన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎటువంటి గొడవలకు తావులేకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్టుయితే నియోజక వర్గాన్ని వసూళ్ల కేంద్రంగా మరుస్తారని ఆరోపించారు. అందుకే ప్రజలు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి, ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

విద్యారత్న జాతీయ అవార్డు గ్రహీత సయ్యద్ బాసిత్ పాషాకు సన్మానం



నవతెలంగాణ-చేవెళ్ల

విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఆలూరు తక్షశిల హై స్కూల్ చైర్మెన్ సయ్యద్ బాసిత్ పాషా (బాబార్)కు విద్యారత్న జాతీయ అవార్డు రావడంతో వీఎన్ గ్రీన్ ఫామ్ హౌస్ నిర్వాహకులు కరడి వెంకటేష్, ఎండీ నయీమ్ ఆధ్వర్యంలో ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో 18 ఏండ్ల నుంచి స్కూలు ఏర్పాటు చేసి ఎంతో మందికి విద్య అందిస్తున్న సయ్యద్ బాసిత్ సేవలు అభినందనీయమన్నారు. పేద విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న చైర్మన్‌కు విద్యార్థులు రుణపడి ఉండాలన్నారు. ముందు ముందు ఆయన మరిన్ని స్కూలు ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలూరు గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి నరసింహులు, ఎంపీటీసీ నరేందర్ చారి, ఎంపీటీసీ యాదమ్మ పోచయ్య, మైనార్టీ నాయకులు ఆలీ, నాయకులు నరసింహులు, మునీర్ ఖాన్, తాజోదిన్, శీను, బాబా, రామచంద్రయ్య, హబీబ్ ఖాన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య



నవతెలంగాణ-శంకర్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్‌పల్లి మండలంలోని మిర్జాగుడ, ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పనులు చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మిర్జాగుడ సర్పంచ్ రవిందర్‌గౌడ్, శంకర్‌పల్లి మార్కెట్ చైర్మెన్ వైస్ చైర్మెన్ పాపారావు, కుర్మ వెంకటేశ్, మిర్జాగుడ ఉప సర్పంచ్ శాంతి కిషన్ సింగ్, వాటి సభ్యులు వై.చిట్టెమ్మ, వై.ప్రవీణ్ కుమార్, శారద, పార్టీ గ్రామాధ్యక్షులు అంజనేయులు, గోపాల్‌నాయక్, బి.తిరుపతి, సీహెచ్.కుమార్, దప్పు శీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రూ. కోటీ 2 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-శంకర్‌పల్లి

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని మోకిలా గ్రామం సమీపంలో ఉన్న అశోక కాదిరి వెంచర్ వద్ద ఎన్నికలలో భాగంగా మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఓ కారులో రూ. కోటీ రెండు లక్షలు పట్టు బడ్డాయి. ఈ నగదును స్వాధీనం చేసుకున్నట్టు మోకిలా సీఐ నరేష్, ఎస్ఐ కృష్ణ, ఆర్ఐ తేజ తెలిపారు. పట్టుబడిన నగదును గ్రీవెన్స్ సెల్ డిపార్ట్‌మెంట్ వారికి అప్పగించి నట్టు సీఐ నరేష్ తెలిపారు. కాగా ఈ నగదు ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి భూ లావాదేవీలలో భాగంగా డబ్బు లు ఇవ్వడానికి వెళ్లుతుండగా పోలీసులకు పట్టుబడినట్టు తెలిసింది.

ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే..

- చేవెళ్ల నియోజకవర్గ అభ్యర్థి సతీమణి జ్యోతి భీంభరత్





నవతెలంగాణ-శంకర్‌పల్లి

ప్రజల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతోందని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి సతీమణి జ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం శంకర్‌పల్లి మండలంలోని పరివేద, కొత్తగూడ, కచ్చిరెడ్డి గూడ, లచ్చిరెడ్డిగూడ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలనే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ కాఫీ పేస్ట్ చేసి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్‌కు అవకాశం కల్పించాలని నియోజకవర్గంలోని ప్రజలందరిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, శంకర్‌పల్లి మండల, మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు జనార్ధన్ రెడ్డి, వై. ప్రకాష్ గుప్తా, ఏనుగు రవీందర్ రెడ్డి, యాదయ్యగౌడ్, కాంగ్రెస్ పరివేద నాయకులు ఏ. శుభాన్ రెడ్డి, ఏవిఆర్ విష్ణు, ఎండీ. నసీరుద్దీన్, భూపాల్, మహిపాల్ రెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భూపాల్, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించొద్దు

- ఎస్ఐ ప్రదీప్

నవతెలంగాణ-చేవెళ్ల

ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్ అన్నారు. ఎన్నికల కోడ్ సందర్భంగా చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చెక్ పోస్టు వద్ద నగదు పట్టుబడింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. చేవెళ్ల మండలం అంతారం చెక్ పోస్టు వద్ద రూ. 4.50 లక్షలు పట్టుకున్నారు. వికారాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లుతున్న జనరల్ స్టోర్ వ్యాపారి కారులో డబ్బులు తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి కాగితాలు లేకపోవడంతో డబ్బులు సీజ్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం ప్రతి వాహ నాలను క్షుణంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

- కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండలం నేదునూరు గేటు వద్ద చందుపట్ల నరసింహారెడ్డి కల్యాణ మండపంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సభావాత్ కృష్ణానాయక్ అధ్యక్షతన ప్రజల ఆశీర్వ సభ నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రైతు కూలీలకు, కౌలు రైతులకు ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఏడాదికి రూ. 12 వేలు అందజేస్తామన్నారు. ఇంటింటికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని హామీనిచ్చిన సీఎం కేసీఆర్ ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ఇండ్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు తెలిపారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. వివాహం చేసుకోబోయే ఆడబిడ్డకు లక్షా నగదు, అత్తకు రూ.4 వేలు, కోడలుకు రూ. 2500లు అందజేస్తామన్నారు. రేషన్ షాపులో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ 9 వస్తువులతో కూడిన బియ్యం ఇవ్వడం అందజేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీలిచ్చి, అమలు చేయకపోవడంతో ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం ఏరులై పారుతుందని, కళాశాలలో డ్రగ్స్ సరఫరా అవుతుందని విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఈ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు అమరేందర్ రెడ్డి, జెడ్పీ మాజీ జిల్లా ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, నియోజకవర్గ నాయకులు దేపి భాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సులేమాన్, ఎండి అజీజ్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
బుధవారం | నవంబర్ 01 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

- మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



నవతెలంగాణ-శంకర్‌పల్లి

రాష్ట్రంలో ప్రజలను మోసం చేసి పాలన చేస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని మనీ గార్డెన్‌లో కార్యకర్తలు బూత్ స్థాయి శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన విధానాలపై చర్చించినట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి విటల్, బీజేపీ నాయకులు ఎల్. ప్రభాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, రాములు గౌడ్, బిర్లా సురేష్, మొయినాబాద్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిర్లా నరసింహ, బీర్ల శివ, లింగం రవి, అధికార ప్రతినిధి తొండ రవి, నరసింహారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూతు స్థాయి నాయకులు తదితరులు ఉన్నారు.

సబితమ్మను మరోసారి ఆశీర్వదించండి

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం కందుకూరు మండల సరస్వతి గూడలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మకు ఓటు వేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్, ఇంటింటికీ తాగునీరు, రైతుబంధు, రైతు బీమా, సీఎం కేసీఆర్ కిట్టు, ఆడపిల్ల కోసం కల్యాణలక్ష్మి పథకం, పింఛన్లు, బీసీబంధు దళితబంధు పథకం అమలు చేస్తున్న ఘతన సీఎం కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేలాది కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్టు వెల్లడించారు. విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి కేటాయించి అత్యధిక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇతర పార్టీల వారు హామీలు చెబుతారు కానీ, అభివృద్ధి చేయరని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు . మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి కార్యకర్తలు నాయకులు అభిమానులు సమిష్టి కృషితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి, నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సురసాని రాజాశేఖర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు బొక్క దీక్షిత్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఢిల్లీ గణేష్, సీనియర్ నాయకులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి, ఎలుక సంజీవరెడ్డి, గ్రామ అధ్యక్షులు సూరసాని శ్రీకాంత్ రెడ్డి, రావిచేట్టి మల్లేష్, గుల్వి జైపాల్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కావలి గోపాల్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు కావలి గోపాల్ అన్నారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మాసానిగూడ గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే కాలె యాదయ్యను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని పథకాలు ప్రజలకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ బద్దం శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాపారావు, మహాలింగాపురం గోపాల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, పరివేద ఎంపీటీసీ వెంకటరెడ్డి, పొద్దుటూరు గోవర్ధన్ రెడ్డి, శేరిగూడ ఇంద్రసేనారెడ్డి, ఉపేందర్ రెడ్డి, సంకేపల్లి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



హామీలు అమలు చేయని బీఆర్ఎస్‌ను ఓడిద్దాం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,
- టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని బీఆర్ఎస్‌ను ఓడిద్దామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్‌లో పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు, మూడెకరాల భూమి ఇస్తామని హామినిచ్చి నెరవేర్చలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడూ మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో అమలైందన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్, 108 వంటి పథకాలను విజయవంతంగా అమలు చేసిందని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను పకడ్బందీలను అమలు చేస్తామన్నారు. బుధవారం మండలంలో పార్టీ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి పామైన భీంభరత్ పాల్గొంటున్నట్లు తెలిపారు. మండలంలోని మన మర్రి, బోడంపహాడ్, అప్పారెడ్డిగూడ, లింగా రెడ్డిగూడ, అంతారం, కుర్వగూడ, సర్దార్ నగర్, కక్కులూర్, కేసారం గ్రామాల్లో పాల్గొన్ననున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కావలి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, ఆక్తర్‌పాషా, పెంటయ్య, యాదయ్య, నాయకులు రవి, శ్రీను, చెన్నయ్య, శేఖర్, శ్రీనివాస్, అశోక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిని కొనసాగిద్దాం బీఆర్ఎస్‌కు పట్టం కట్టుదాం

- బీఆర్ఎస్ చెవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య
- ఘన స్వాగతం పలికిన మహిళలు





నవతెలంగాణ-చేవెళ్ల

ప్రగతిని కొనసాగిద్దాం, బీఆర్ఎస్ పార్టీకి పట్టం కడుదామని బీఆర్ఎస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ, కొటాల, కందవాడ, నారాయణ్ దాస్ గూడ గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాయ మాటలు చెబుతున్న వారిని నమ్మొద్దన్నారు. ఇంత కాలం అధికారంలో ఉన్న పార్టీలు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టకుండా ఎన్నికలు రాగానే మళ్లీ 'మాకు ఒక అవకాశం ఇవ్వాలనీ' తిరుగుతున్న వారిని ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, ఎంపీటీసీలు రవీందర్, సత్యనారాయణ చారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్ రాజ్, రామన్న గూడ గ్రామ సర్పంచ్ నడిమొళ్ల లావణ్యశంకర్, మల్లారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, దామరిగిద్ద గ్రామ సర్పంచ్ వెంకటేశం గుప్తా, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, నాగార్జునరెడ్డి, మాణిక్య రెడ్డి పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-శంకర్‌పల్లి



తాగుడుకు బానిసైన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శంకర్‌పల్లి మండలంలోని పుతేపురం రైల్వే బ్రిడ్జి సమిపంలో మంగళవారం జరిగింది. శంకర్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెల్వర్తి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కొజ్జాగూడ గ్రామానికి చెందిన నేతి మహేష్ (36)కు పదేండ్ల క్రితమే వివాహం జరిగింది. మూడేండ్ల నుంచి ఏ పని చేయకుండా తాగుడుకు బానిసై భార్యను వేధి స్తుండటంతో భర్త బాధలు భరించలేక భార్య పిల్లలు తీసుకుని ఏడాడి క్రితమే పుట్టింటికి వెళ్లి పోయింది. తాగుడుకు బానిసై బతుకు మీద విరక్తి చెంది విస్కీ మందులో పురుగుల మందు కలుపుకుని తాగి పడుకున్నట్టు పోలీసులు అను మానం వ్యక్తం చేశారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు

- మరోసారి ఆశీర్వదిస్తే, నియోజక వర్గం మరింత అభివృద్ధి
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- అంబోతతండాలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-మంచాల

15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేశారనీ, ప్రజలు మరోసారి మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంబొత్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసే, పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. రానున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, ఎంపీపీ జటోత నర్మదలచ్చిరాం, ఉపసర్పంచ్ రాజు, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త, పీఏసీఎస్ డైరెక్టర్ నారి యాదయ్య, లోయ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జానయ్య, తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
బుధవారం | నవంబర్ 01 2023 | www.navatelangana.com

'బీఆర్ఎస్ వెంటే ప్రజలు'



నవతెలంగాణ-పరిగి

బీఆర్ఎస్ వెంటే ప్రజలు ఉన్నారని కొప్పుల ప్రతిమారెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని 1వవార్డ్, 5వవార్డ్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. నేడు ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో కొనసాగుతున్నాయన్నారు. ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులు, ఆసరా పింఛన్ లబ్దిదారులు, ప్రజలందరూ మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- సెంట్ మార్ఖ్ స్కూల్‌లో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు పరిశీలన



నవతెలంగాణ-తాండూరు

మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు. తాండూర్ పట్టణ కేంద్రంలోని సెంట్ మార్క్స్ స్కూల్‌లో ఏర్పాటుచేసే స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.తాండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లను మంగళవారం జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డితో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికల నియమ నిబంధనల మేరకు విధులను నిర్వహిస్తూనే సరిహద్దుల్లో అక్రమంగా తరలించే మద్యం, డ్రగ్స్, డబ్బు తరలించే వాహనాలను గుర్తించే విధంగా ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీలు చేయాలని అధికారులకు సూచించారు. చెక్ పోస్ట్‌ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జిల్లా ఎన్నికల అధికారికి లింక్ వుంటుందని వీటిని ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు వీక్షిస్తుందని తెలిపారు. వాహనాల తనిఖీలను విరామం లేకుండా రెగ్యులర్‌గా సీసీ కెమెరాలో రికార్డ్ అవుతున్నాయా అనేది పరిశీలించాలాని అధికారులకు సూచించారు. రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలను ఎప్పటికప్పుడు సమన్వయపరచుకుంటూ పోలీసు అధికారులు పనిచేయాలని సూచించారు. పోలీసు, రెవెన్యూశాఖలతో పాటు ఆబ్కారిశాఖ అధికారులు తప్పనిసరిగా విధుల్లో ఉండాలని తెలిపారు. అనంతరం తాండూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ విభాగాలను పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ తారాసింగ్ రెవెన్యూ, పోలీస్, అబ్కారీ శాఖల అధికారులు ఉన్నారు.

శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం

- విప్ ఆరెకపూడి గాంధీ



నవతెలంగాణ-చందానగర్

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో కాలనీ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పాల్గొని మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిచి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడుతానని ఆయన తెలిపారు. తన వెన్నంటి నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులకు, పార్టీ శ్రేణులకు, వార్డ్ మెంబర్లకు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారులకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, శ్రేయభిలాషులకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు హరీష్ రావు , హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు బల్లింగ్ గౌతంగౌడ్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ కార్మిక సంఘం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-తాండూరు

తాండూరులో మంగళవారం ఏఐటీయూసీ కార్మిక సంఘం వ్యవస్థాపన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలిపారు. తాండూరులో సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీ, పెన్నా, ఫ్యాక్టరీల, మున్సిపల్ కార్యాలయం వద్ద, ఏఐటీయూసీ జండాలను ఎగురవేశారు. ఏఐటీయూసీ కార్మిక సంఘం వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా వికారాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి పండిత్ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. 1920,అక్టోబర్ 31 నాడు, కార్మిక సంఘాన్ని లాల లజపతిరాయ్ మొదటి అధ్యక్షునిగా బొంబాయిలో స్థాపించారన్నారు. ఒకవైపు భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే, కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసి, 8 గంటల పని దినాన్ని సాధించారనీ, అంతకుముందు కార్మికులు బానిసలుగా పనిచేసే వ్యవస్థ ఉండేది. ఎన్నో చట్టాలను, హక్కులను కార్మికుల కోసం పోరాడి సాధించుకున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఏఐటియుసి కార్మికుల కోసం ఎన్నో పోరాటాలను నిర్మించి, హక్కులను సాధించారన్నారు. పొట్లూరి నాగేశ్వరరావు, వారి త్యాగాలను గుర్తుచేశారు. దేశంలో పెట్టుబడిదారులకు అనుకూల ప్రభుత్వాలు, కార్మిక చట్టాలను తీసివేసే ప్రయత్నం గురించి తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రయివేటు వ్యక్తులకు అమ్మి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని, ఎర్రజెండా ఈ దేశంలో కనిపించకుండా, కార్మికుల గొంతు మూగ పోయేలా చేసే ఆలోచనలో కొంతమంది పెట్టుబడిదారులు, దేశాన్ని శాసిస్తున్నారన్నారు. దేశంలో పేదరికం ఉన్నంతవరకు కార్మికులకు అన్యాయం జరుగుతున్నంతవరకు వారికి హక్కులు సాధించేంతవరకు ఈ ఎర్రజెండా ఖచ్చితంగా ఉంటుందని, సమ, సమాజ స్థాపన, అందరికీ సమ న్యాయం జరిగేంతవరకు ఈ ఎర్రజెండా పేద కార్మిక ప్రజల పక్షాన వెన్నంటి ఉంటుందన్నారు. ఎంతోమంది నాయకులు ప్రాణ త్యాగాలు చేశారని, వారే తమకు ఆదర్శమని కార్మికుల రక్తంతో పుట్టిన ఎర్రజెండాను లేకుండా చేయడం అనేది ఎవరికి సాధ్యం కాదని, ఇటువంటి వాళ్ళు కాలగర్భంలో కలిసిపోతారని, ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో హేమంత్ బాల శంకర్ గౌడ్, వంశీకృష్ణ, మునీర్ అహ్మద్, శంకర్, శేఖర్, ఇస్మాయిల్, వెంకటేష్, రవీందర్, దశరథ్ గౌడ్, గోపాల్, విజయ్, దస్తప్ప, రాజేందర్, నర్సింలు, అశోక్, విజయలక్ష్మి, దేవి, మొగలమ్మ, దస్తప్ప, బుజ్జ మ్మ విజయ్, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి





- డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ బీ అధ్యక్షుడు భరత్ కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండలం తుపాకుల తండా, చెల్లాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ గెలుపునకు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కుల్కచర్ల ఎంపీటీసీ ఆనందం ముదిరాజ్, కుమ్మరి స్వామి, రాంలాల్, రామ్ చందర్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'





నవతెలంగాణ-పరిగి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని రెండోవార్డ్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..పట్టణాల అభివృద్ధి చెందాలని సీఎం కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమం తీసుకొచ్చారని తెలిపారు. మంత్రి కేటీఆర్ సహకారంతో పరిగి పట్టణ కేంద్రంలో రూ.15 కోట్ల అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. పరిగి పట్టణ కేంద్రంలోని అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కారు గుర్తుకు ఓ టు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పరిగి మున్సి పల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, బషీర్ భై, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

'గులాబీ జెండ ఎగరడం ఖాయం'



నవతెలంగాణ-బంట్వారం

మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ, భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అయన ప్రతి ఇంటికి తిరిగి సీఎం కేసీఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల మేనిఫెస్టో చదివి వివరించారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- చెక్‌పోస్ట్ వద్ద నిరంతరం నిఘా ఉంచాలి



నవతెలంగాణ-తాండూరురూరల్

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం. తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ సమీపంలోని చెక్ పోస్టును జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, ఆర్డీవో శ్రీనివాసరావు, తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్‌తో కలిసి పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిరంతరం నిఘా ఉంచి వచ్చిన ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఇప్పటివరకు చెక్‌పోస్ట్ వద్దా ఎన్ని డబ్బులు పట్టు పడ్డాయని, కరణ్‌కోట ఎస్ఐకి అడగగా రూ.లక్షలు డిపాజిట్ చేశారన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలి ప్రతి వాహనం సీసీ కెమెరాలో రికార్డు అయ్యేటట్టు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంచాలని చెక్‌పోస్ట్ వద్ద ఉన్న సీసీ కెమెరాలు కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం ఉంటుందన్నారు. బాధ్యతయుతంగా విధులు నిర్వహించకపోతే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, రూరల్ సీఐ రాంబాబు, ఎస్సై మధుసూదన్‌రెడ్డి, డీఏఓ మహేష్ గౌడ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి ఉన్నారు.

సహకార సంఘం బ్యాంకు తీరు మారాలి

- 6 నెలలుగా రుణం ఇవ్వడం లేదని సహకార సంఘం బ్యాంకు ఎదుట రైతు నిరసన
- నచ్చజెప్పి నిరసన విరమింపచేసిన మాజీ చైర్మన్ ప్రభాకర్ గుప్తా





నవతెలంగాణ-మర్పల్లి

6 నెలలుగా సహకార సంఘం బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా బ్యాంక్ అధికారులు రుణం ఇవ్వడం లేదని ఓ రైతు బ్యాంకు ముందు నిరసనకు దిగాడు. మండల కేంద్రంలోని సహకార సంఘం బ్యాంకులో తన భూమి మార్గేజ్ చేసుకొని రుణం ఇవ్వాలని 6 నెలలకు పైగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్న బ్యాంక్ అధికారులు పట్టించు కోవ డంలేదని నేడు, రేపు అంటూ కాలయాపన చేస్తు న్నారని మండలంలోని సిరిపురానికి చెందిన మంతు రవీందర్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మంగళవారం బ్యాంకు ముందు నిరస నకు దిగాడు. సర్వే నంబర్ 114లో ఉన్న 3 ఎకరాల భూమి మార్గేజ్ చేసుకొని లోన్ ఇవ్వాలని 6నెలలకు పైగా బ్యాంక్ అధికారుల చుట్టూ తిరుగుతున్న నేడు రేపు అంటూ లోన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపిం చారు.తనకు ఎక్కువ మొత్తంలో రుణం కావాలని 6 నెలలకు పైగా బ్యాంక్ చుట్టూ తిరుగుతుంటే నెల రో జుల క్రితం కేవలం 2 లక్షలు ఇచ్చారని తెలిపారు పెం డింగ్‌లో ఉన్న రైతు రుణాలను వెంటనే మంజూరు చేయాలని, మర్పల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘం తీరు మారాలని, ప్రతి రైతుకు న్యాయం జరగాలని, మర్పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పూర్తి ఆడిట్ జరిపి నిజాలను ప్రజలకు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రుణ మాఫీ చేపట్టాలని రైతులకు పైరవీకారులతో కాకుం డా నేరుగా అవసరానికి రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు రవీందర్ రెడ్డి నిరసన సమాచారం తెలుసుకున్న పిఎసిఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ గుప్తా సంఘటన స్థలానికి వచ్చి రవీందర్ రెడ్డి బ్యాంక్ అధికారులతో మాట్లాడి నిరసన విరమింపజేశారు.

నెల రోజుల క్రితమే 2 లక్షల రుణం ఇచ్చాం

బ్యాంక్ అధికారి రవీందర్

గత నెల 11న రవీందర్ రెడ్డికి 2 లక్షల రుణం ఇచ్చామని రుణం ఎక్కువ కావాలంటే దరఖాస్తు చేసుకుంటే రుణం మంజూరు చేస్తామని ఆయన తెలిపారు

ఓటు వజ్రాయుధం లాంటిది



- స్వీప్ నోడల్ అధికారి మల్లేశం

నవతెలంగాణ-పరిగి

ఓటు వజ్రాయుధం లాంటిదని, దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించు కుని మంచి పాలకులను ఎన్నుకోవా లని స్వీప్ నోడల్ అధికారి మల్లేశం అన్నారు. స్వీప్ ఓటర్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పల్లవి డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహనా కార్య క్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటింగులో మీతో పాటు మీ కుటుంబ స భ్యులు, బంధు మిత్రులు అందరూ ఓటింగ్‌లో పాల్గొనేలా చూడాలన్నారు. పోలింగ్ రోజు సెలవురోజని ఇండ్లకే పరిమితం కాకుండా తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. వజ్రాయుధం లాంటి ఓటు హక్కును విని యోగించుకొని మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమం లో నోడల్ అధికారి కోటాజి, కళాశాల ప్రిన్సిపల్ తేజేశ్వర్ , విద్యార్థులు, కళాశా ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం



- బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నర్సింలు

నవతెలంగాణ-పెద్దేముల్

బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు డివై. ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ పథకాలపై మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు, పార్టీ ప్రధాన కార్యదర్శి రంగయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ బంగ్లా రఘు, వార్డు సభ్యులు సత్తార్ ఖాన్, పార్టీ సీనియర్ నేత నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శుబ్లీ, శ్రీనివాస్,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ల వెంకటయ్య, ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలిచాయన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నయీమ్, విఠల్, ఉపేందర్, సిహెచ్ శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ఎర్ర రవీందర్, వెంకటేష్, వెంకట్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి పార్టీలోకి



- చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-కోట్‌పల్లి

అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నారని చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి అన్నారు. బార్వాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులతోపాటు మాజీ ఉపసర్పంచ్ ప్రస్తుత పీఎసీఎస్ డైరెక్టర్ శ్రీశైలం, సీనియర్ నాయకులు పెరుమాల నర్సింహారెడ్డి, గాండ్ల శేఖర్ మంగళవారం బార్వాద్‌లో చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషిచేసి కలిసి పని చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ యాదవ్, పీఎసీఎస్ చైర్మన్ రాంచంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ సంగారెడ్డి, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, పెంటయ్య, అంజయ్య, మైనోద్దీన్, రవీందర్ రెడ్డి, గౌరీ శంకర్, అశ్విన్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

'ఆదరించి ఆశీర్వదించండి'



నవతెలంగాణ-పరిగి

ఆదరించి ఆశీర్వదించండి అని ఉమా రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీలో ఉమా రామ్మోహన్ రెడ్డి ఇంటింటికి ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. ఉద్యోగ ఉపాధి కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, ఉపాధ్యక్షులు లాలుకృష్ణ ప్రసాద్, పాలది శ్రీను, నాగవర్ధన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కరెంట్ కష్టాల ప్రభుత్వం మనకొద్దు





- నిరంతరం కరెంట్ అందజేసే బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వండి
- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్

కరెంట్ కష్టాల ప్రభుత్వం మనకొద్దని, కాంగ్రెస్ మాయమాటలను ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిదిలోని చౌదమ్మగుట్ట తండా, అన్నారం, రామేశ్వరం, రాయికల్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మూడు గంటలు కరెంట్ వస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి 24 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత ఉందని తెలిపారు. ప్రజల అవసరాలు ఎరిగిన కేసీఆర్ మళ్ళీ రావాలంటే అందరూ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కష్టాలు చూశామని మళ్ళీ అలాంటి ప్రభుత్వం రావాలని ఎవరు కోరుకోరని అన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మరొక్కసారి పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయని వివరించారు. రైతును రాజును చేసిన



ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయని తెలిపారు. అనవసర హామీలు ఇచ్చే పార్టీలను నమ్మొద్దని, అలాంటి పార్టీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని వివరించారు. కేసీఆర్ పాలన సజావుగా సాగుతుందని, కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో ఇప్పటికి తేల్చుకోలేక పోతున్నారని అన్నారు. అలాంటి పార్టీలకు ఓటు వేసి ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఏదిఏమైనా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సంక్షేమ పథకాలు అమలు పరిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.

అభివృద్ధి చేసింది అంజన్ననే : అన్నారం సర్పంచ్ రాములు గౌడ్

షాద్ నగర్ నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసింది అంజన్ననే అని మళ్ళీ ఆయననే గెలిపించాలని సర్పంచ్ రాములు గౌడ్ అన్నారు. షాద్‌నగర్ మరింత అభివృద్ధి కావాలంటే అంజయ్య యాదవ్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. మన గ్రామానికి గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించారని గుర్తు చేశారు.

అభివృద్ధి ప్రధాత అంజయ్య యాదవ్ : పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్

అభివృద్ధి ప్రదాత అంజయ్య యాదవ్ అని, నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు దక్కుతుందని అన్నారు. అభివృద్ధిని గుర్తించి ప్రజలు మరోసారి అంజయ్య యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, సూర్య ప్రకాష్, మిట్టు నాయక్, సర్పంచులు పల్లె శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ నాయక్, బద్దుల శ్రీశైలం, దీన శంకర్, మాజీ సర్పంచులు సుష్మా రెడ్డి, యశోద యాదగిరి, రాయికల్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఆశన్న గౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-కొత్తూరు

మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. మల్లాపూర్ తండాలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కొత్తూరు మున్సిపాలిటీలో బాతుక దేవేందర్ యాదవ్, పెంజర్లలో దేశాల భీమయ్య ఆధ్వర్యంలో



ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ చింతకింది రాజేందర్ గౌడ్, మల్లాపూర్ తాండ సర్పంచ్ రవి నాయక్, వనం శేఖర్, బి రాజు, దేశాల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

కోల్డ్ స్టోరేజ్‌లపై ఎక్సైజ్ దాడులు



- 30 టన్నుల నల్ల బెల్లం స్వాధీనం
- రూ. కోటి 20 లక్షల విలువ ఉంటుందని అంచనా

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగడానికి ఎక్సైజ్ శాఖ అధికారులు అన్ని రకాలుగా దాడులను ముమ్మరం చేసింది. ఎక్సైజ్ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, అసిస్టెంట్ కమిషనర్ ఏ.చంద్రయ్య నేతృత్వంలో ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పటేల్ గూడ వద్దనున్న చేపురి అగ్రో కోల్డ్ స్టోరేజ్, హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కొహెడలోని వైష్ణవి కోల్డ్ స్టోరేజ్‌లపై దాడులు నిర్వహించారు. పటేల్ గూడలో 22టన్నులు, కోహెడలో 8 టన్నుల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు. కోల్డ్ స్టోరేజ్ యజమానులకు నోటీసు ఇచ్చి సీజ్ చేశారు. గత రెండు రోజులుగా ఎక్సైజ్ స్టేషన్ ఇబ్రహీంపట్నం పరిధిలో గుడుంబా తయారీ కేంద్రంపై దాడులు నిర్వహిస్తున్నారు. దాడుల్లో పట్టుబడిన నేరస్తులను విచారణ చేయగా నల్ల బెల్లం నిల్వచేసి విక్రయించేందుకు సదరు కోల్డ్ స్టోరేజ్ నుంచి సరఫరా జరుగుతున్నట్టు వెల్లడైందని అధికారులు తెలిపారు. అందుకే ఐదు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించి నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ సుమారుగా రూ. 1 కోటి 20 లక్షలుగా ఉంటుందని జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ఏ. చంద్రయ్య తెలిపారు. ఈ దాడుల్లో సరూర్ నగర్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి.రవీందర్ రావు, ఎస్టీఎఫ్ ఈఎస్ అరుణ్ కుమార్, సరూర్ నగర్ ఏఈఎస్ బి. హనుమంతరావు, ఇబ్రహింపట్నం ఎక్సైజ్ సీఐ. శ్రీనివాస్ రెడ్డి, హయత్ నగర్ సీఐ టి. లక్ష్మణ్ గౌడ్, డీటీఎఫ్ టి.సత్యనారాయణ, ఎస్ఐ యాదయ్య, బి.వెంకన్న, జి.హనుమంతు, పి. విష్ణు , ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.





న్యాయం గెలిచింది, ఇది తొలి విజయం

మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-షాద్‌నగర్

న్యాయం గెలిచిందని, ఇది తొలి విజయంగా భావిస్తున్నామని మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడంపై టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అభిమానులు బాణసంచాలు పెంచి, మిఠాయిలు తినిపించుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడం ఒక విజయం అని అన్నారు. జైలు నుంచి బయటకు రావడం ఎంతో సంతోషంగా ఉందని వివరించారు. కార్యక్రమంలో సిద్ధి బాలయ్య, కుమ్మరి శీను, పోచయ్య, బాలయ్య, కుమార్‌గౌడ్, ఎం కుమార్ వెంకటయ్య, ఈశ్వరరావు, రాములు గౌడ్, అనంతయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా గంజాయి పట్టివేత

1.5కిలోల గంజాయి స్వాధీనం

ముగ్గురు విద్యార్థులకు రిమాండ్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. అక్రమంగా తరలిస్తున్న 1.5కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ మైబెల్లి తెలిపిన కథనం ప్రకారం.. ముగ్గురు నిందితుల శ్రీ ఇందూ కళాశాలలో చదువున్న ధనుష్, సిద్ధార్థ కళాశాలలో చదువుతున్న వంశీ, గురునానక్ కళాశాలలో చదువుతున్న బాబీలను పోలీసులు రిమాండ్ చేశారు. వీరందరు బిటెక్ ఫైనల్ ఇయర్ చదువున్నట్లు గుర్తించారు.



కాంగ్రెస్‌లో చేరిన సంగెం గ్రామస్తులు

నవతెలంగాణ-షాద్‌నగర్

కేశంపేట మండలంలోని సంగెం గ్రామానికి చెందిన సుమారు వంద మందికి పైగా నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పార్టీలోకి వచ్చే వారిని రానివ్వకుండా బెదిరింపులకు పాల్పడడం సరికాదని అన్నారు. అధికార పార్టీ నేతలు కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం సరైన విధానం కాదని అన్నారు. పది సంవత్సరాలు పాలించి బీఆర్ఎస్ నాయకులు తమ సొంత ప్రయోజనాలే చూసుకున్నారని, అలాంటి వ్యక్తులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఏది ఏమైనా షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, జుమద్ ఖాన్, దంగు శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయలు గౌడ్, యాదగిరిగౌడ్, చంద్ర మొళి, ఇబ్రహీం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'ధర్మ సమాజ్ పార్టీని గెలిపించండి'

నవతెలంగాణ-షాద్‌నగర్



ధర్మ సమాజ్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ధర్మ సమాజ్ పార్టీ కొందుర్గు మండల ప్రచార కమిటీ సభ్యులు రవీందర్ మహరాజ్ అన్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం కొందుర్గు మండల పరిధిలోని టేకులపల్లి, చుక్క మెట్టు, ఉత్తరాశి పల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ సభ్యులు మల్లేష్, కొందుర్గు మండల ప్రచార కమిటీ సభ్యులు పెంటయ్య, సంజీవ, రాములు, అశోక్, శ్రీను, విజయ్, రాజు, నర్సింగ్, రాజ్, శ్రీకాంత్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ టికెట్ నాకే ఇవ్వాలి






- కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి
- కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించాలి
- ప్రజల్లో లేని వారికి టికెట్లు సరికాదు
- కరోనా కష్టకాలంలో కనిపించని వారికి టికెట్లా
- ఇబ్రహీంపట్నంలో భవిష్యత్ కార్యాచరణపై సమావేశం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టికెట్ విషయంలో పునరాలోచించాలని ఆ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి అధిష్టానాన్ని కోరారు. పార్టీ టికెట్ తనకే ఇవ్వాలని కోరారు. ఇబ్రహీంపట్నంలోని సాయి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన భవిష్యత్ కార్యాచరణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు ఇబ్రహీంపట్నంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో వారికి చేదోడు వాదోడుగా మెలుగుతున్న నాయకులకు ఆదరణ కరువైందన్నారు. కుళ్ళు, కుతంత్ర రాజకీయాలకు ఇంకా అలవాటు పడలేదని చెప్పుకొచ్చారు. ఎంత ప్రజాసేవ చేసినా ఏదో ఆటంకాలు ఎదురవుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ విషయంలోనూ గెలిచిన ఎమ్మెల్యే, ఓడిన అభ్యర్థి కలిసి తనకు వ్యతిరేకంగా పనిచేశారని చెప్పారు. ఇప్పటికీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం దీపం కింద చీకటి అన్న విధంగా మారిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకునేవారు కరువయ్యారన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తుంటే హేళన చేస్తున్నారని మండిపడ్డారు. వారి అవివేకానికి నిదర్శనన్నారు. కరోనా కష్టకాలంలో పంచాయతీ కార్మికులను మొదలుకొని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులను హక్కున చేర్చుకొని ఆదుకున్నామని చెప్పారు. గ్రామ గ్రామాన అభాగ్యులకు ఆసరాగా నిలిచామన్నారు. సర్పంచిగా, ఎంపీపీగా, జడ్పీటీసీగా, మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లోనే ఉంటున్నామన్నారు. తమకు తోచిన సహాయాన్ని అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు చెదిరిపోకుండా అనునిత్యం వారికి వెన్నంటే ఉన్నానని చెప్పారు. కానీ గత ఎన్నికల నుంచి ఇప్పటివరకు ప్రజల్లో లేని వ్యక్తులకు ఏ విధంగా టికెట్లు ఇస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం అభ్యర్థి విషయంలో పునపరిశీలన చేయాలని కోరారు. తనకే బీఫామ్ అందజేయాలన్నారు. యువతకు అవకాశం ఇవ్వాలన్నారు. సీనియర్ నాయకత్వం యువతను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించాలన్నారు. కానీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇది జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక కూర్పు కూడా కొరవడుతోందని ఆందోళన వెలిబుచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మిడి శ్రీనివాసరెడ్డి, దిండి రామిరెడ్డి, లక్ష్మయ్య, వెంకటరెడ్డి, కృష్ణయ్య, రామకృష్ణ, మోతీరాం నాయక్, వాజిద్, కమలాకర్ రెడ్డి, భారీ స్థాయిలో పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పచ్చటి తెలంగాణలో చిచ్చు పెట్టొద్దు

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- దుబ్బాక అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిపై దాడి హేయమైన చర్య
- ఇబ్రహీంపట్నంలో విలేకరుల సమావేశం



నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి

దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి హేయమైన చర్యని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఖండించారు. పచ్చటి తెలంగాణలో చిచ్చు పెట్టొద్దన్నారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014, 2018 ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల్లో లేని అలజడులు ఇప్పుడు ఎందుకు జరుగుతున్నాయన్నారు. మళ్లీ కాంగ్రెస్ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుందని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీకి తగదన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు చెప్పుకొని ఓట్లు అడగాలి, కానీ హత్య రాజకీయాలు ప్రోత్సహించడం సరికాదన్నారు. అలజడులు సృష్టిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి సంస్కృతి లేదన్నారు. ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని పీసీసీ అధ్యక్షులు, ఆ పార్టీ నాయకత్వం ఖండించాలని కోరారు. వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. దాడికి ప్రేరేపించిన వారిపై సైతం చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు, దాడులను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. మరోవైపు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో క్యాడర్ లేని కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ కార్యకర్తల వెంటపడుతుందన్నారు. ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. మరోసారి తమ కార్యకర్తల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



మండలంలోని మల్లాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మధు సుధన్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్‌లో చేరిన గిరిజనులు

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని పుల్‌సింగ్ తాండ, పాతకోట తాండ నుంచి గిరిజనులు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్సీ, కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



గిరిజనుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ గెలిచిన వెంటనే ప్రకటించిన పథకాలను అమలు చేస్తామని తెలిపారు.



అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలి



- ప్రచారంల్లో బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గండిపేట్

అభివృద్ధిని చూసి కారును మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మంగళవారం బండ్లగూడ, నార్సింగి మున్సిపాలిటీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కృషి చేస్తున్నారని తెలిపారు. నాలుగో సారి రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, వైస్ ఛైర్మెన్ వెంకటేష్‌యాదవ్, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కార్పొరేటర్లు సంతోషిరాజీరెడ్డి, రవీందర్‌రెడ్డి, సాగర్ గౌడ్, తలారి చంద్రశేఖర్, కౌన్సిలర్లు పత్తి శ్రీకాంత్‌రావ్, ప్రవీణ్‌కుమార్, కో-ఆప్షన్ సభ్యులు మాలకీరత్నం, జగదీష్, మహిముద్ ఆలీ, డైరెక్టర్లు సాయిబాబ, లక్ష్మీబాయ్, రాజు, రాజుకుమార్, నాయకులు జితేందర్, ఫారుక్, రాజేష్‌యాదవ్, రమేష్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, మహిళలు ప్రియాదర్శినీ, జయమ్మ, అరుణ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపునకు సమన్వయంతో పనిచేయాలి

- కాంగ్రెస్ రాజేంద్రనగర్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌ను గెలిపిద్దాం
- నార్సింగిలో ముఖ్య నాయకుల సమావేశం
- గండిపేట్ మండలాధ్యక్షులు అశోక్‌యాదవ్

నవతెలంగాణ-గండిపేట్

అసంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కార్యకర్తలందరు సమన్వయంతో కలిసి రావాలని గండిపేట్ కాంగ్రెస్ మండలాద్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం నార్సింగి కాంగ్రెస్ అఫీసుల్లో అభ్యర్థి కస్తూరి నరేందర్ అద్వర్యంల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పార్టీ కోసం కలిసి పని చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై పూర్తిగా వ్యతిరేకమైందన్నారు. అందుకు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన 6 గ్యారంటీలతో ప్రతి ఇంటికేళ్లి కాంగ్రెస్‌ను తప్పని సరిగా గెలిపించాన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంల్లో ఎలాంటి అబివృద్ది నొచుకోలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. అభ్యర్థి నరేందర్ మాట్లాడుతూ... తమకు గెలిపించేందుకు కాంగ్రెస్ కుటుంబ సభ్యులుగా కలిసి రావాలన్నారు. కాంగ్రెస్‌తోనే రాజేంద్రనగర్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేసుకునేందుకు అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కిరణ్‌కుమార్, మాజీ సర్పంచ్ గంగయ్య, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ప్రదీఫ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పెద్ద పుల్లి కృష్ణ, నాయకులు వేణుగౌడ్, దేవేందర్, కోల్లూర్ కిరణ్‌కుమార్, శ్రీనివాస్,జెల్లి వెంకటేష్, గిరిధర్‌రెడ్డి, మహేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ నియంతృత్వ పోకడలను అరికట్టాలి



- ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం
- కాంగ్రెస్ షాద్‌నగర్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

అధికార పార్టీ నియంతృత్వ పోకడలను అరికట్టాలని, బీఆర్ఎస్ పార్టీ అరాచకాలకు ప్రజలు చమరగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డితో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం రాహుల్ గాంధీ బుధవారం షాద్‌నగర్ వస్తున్నారని, నా ఎన్నికల ప్రచారం నిమిత్తం రాహుల్ గాంధీ ఇక్కడికి రావడం ఎంతో అదృష్టమని తెలిపారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అధికార పార్టీతో ప్రజలు విసిగి చెందారని అన్నారు. అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, బెదిరింపులకు గురిచేసి ఎన్నిరోజులు ప్రజలను మభ్యపెడతారని అన్నారు.

రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేయండి


కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ నేడు సాయంత్రం ఆరు గంటలకు షాద్ నగర్ పట్టణంలో కేశంపేట చౌరస్తా రోడ్డు నుండి మెయిన్ రోడ్డు మీదుగా చౌరస్తాకు చేరుకుంటారని, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున భారీ ప్రచారం స్వయంగా నిర్వహించబోతున్నారని వీర్లపల్లి శంకర్ వివరించారు. నియోజకవర్గం నుండి ప్రజలు కార్యకర్తలు అభిమానులు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అన్ని వర్గాలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ పార్టీకి బాసటగా నిలవాలని వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో వస్తున్న స్పందన చూసి గెలుపు పై కార్యకర్తలు ధీమా పెంచుకున్నారని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బాబర్ అలీఖాన్, జమృత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి హేయమైన చర్య

- కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి

నెత్తుటి రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య అని అన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ అరాచకం చేస్తోందని మండిపడ్డారు. గెలవలేకే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.





దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి చేయడం సిగ్గుచేటు

- బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

ప్రజా స్వామ్యంలో దాడులు చేయడం మంచి పద్ధతి కాదని, ప్రభాకర్ రెడ్డి ఎదుగుదలను చూసి ఎన్నికల్లో ఎలాగైనా గెలుస్తాడని భావించి కొంతమంది ప్రతిపక్ష నాయకులు దాడి చేసి గాయపరచడం అత్యంత దారుణమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎవరినైనా రాజకీయంగా ఎదుర్కోవాలని, భౌతిక దాడులకు దిగడం సరికాదని, ఎన్నికలో ఓటమి ఖాయమని తేలడంతో కాంగ్రెస్ తమ నాయకులతో ఇలాంటి దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదన్నారు. ఈ దాడిపై ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, వార్డు సభ్యులు యాదయ్య, విజయ్ కుమార్, శ్రీరామ్, నాయకులు పొద్దుటూరి రాజు గుప్తా,అభిలాశ్ గౌడ్, జగన్, అఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు





- రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్‌లో చేరికల పరంపర వరదలా కొనసాగుతుంది. ఆమనగల్ పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కల్వకుర్తి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రేవంత్‌రెడ్డి సూచించినట్టు వారు తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గుర్రం కేశవులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, నాయకులు కండె పాండు రంగయ్య, అప్పం శ్రీనివాస్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోల్డ్ రాము, గౌస్ మైనొద్దీన్, ఖాదర్ ఖాద్రీ, మహబూబ్ అలీ, రహీం, పులికంటి మైసయ్య, రవీందర్ నాయక్, మల్లేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

కసిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

ఆమనగల్ పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెలగమల్ల జగన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని వారు ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఖలీల్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, అవ్వారి శివలింగం, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, ఖాదర్, అలీం, నాసర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండలంలోని రేఖ్యా తాండాలో.

కడ్తాల్ మండలంలోని రేఖ్యా తాండాలో మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ హాజరై మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు లక్షల రైతు రుణమాఫీ, రూ.500లకే సిలిండర్, రూ.15 వేలు పెట్టుబడి సాయం, మహిళలకు నెలకు రూ.2,500లు ఆర్థిక చేయూత, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర పథకాలను ఓటర్లకు వివరించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, నాయకులు వేణు పంతులు, భాస్కర్ రెడ్డి, బాలరాజు, రామచందర్ నాయక్, జహంగీర్ అలి తదితరులు పాల్గొన్నారు.

కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

మంగళవారం కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో నియోజక వర్గంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.

డీసీసీ అధికార ప్రతినిధి సమక్షంలో

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు మంగళవారం డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, బీక్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, నాయకులు మల్లయ్య, భాస్కర్ రెడ్డి, హన్మా నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.










గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీలో కర్కాస్ తండా, పాతకోట, గౌరీపల్లి, గౌర్విపల్లి తాండ, బలుసులపల్లి తండా, ఆర్లకుంట తండాలో 200 మంది బీజేపీలో చేరారు. వారికి జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు, బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాజీ తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ సామా బ్రదర్స్ తిరుమలరెడ్డి, మల్లారెడ్డి, హరిప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి నీలకంఠం పాండు, జిల్లా కార్యదర్శి శానమోని పాండు, తలకొండపల్లి ఎంపిటిసి హేమారాజు, శ్రీశైలం, తలకొండపల్లి మండల అధ్యక్షుడు రవి, శ్యానముని పాండు, కుమార్, మహేష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అకాడమీలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-గండిపేట్

సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యతాను చాటుతూ ముందుకెళ్లాలని పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ జానకి షర్మిల ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం నేటి యువతి, యువకులు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అనసూయ ఐపీఎస్, రాంమూర్తి ఐపీఎస్, రాఘవరావులు, అసిస్టెంట్ డైరెక్టర్లు పోలీసు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భరోసా అంటే కేసీఆర్



- మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్, జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్
- ప్రజలు కాంగ్రెస్‌ని నమ్మే స్థితిలో లేరు
- జైపాల్ యాదవ్‌కు మద్దతుగా రావిచేడ్‌లో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

కేసీఆర్ అంటేనే ఒక భరోసా అని రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్, జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని రావిచేడ్ గ్రామంలో మంగళవారం కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్, ఉపసర్పంచ్ వెంకటేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప్పల వెంకటేష్, జర్పుల దశరథ్ నాయక్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే మోసపూరిత మాయమాటల పార్టీ అని ఎద్దేవా చేశారు. గత 60 సంవత్సరాలుగా జరుగని అభివృద్ధి కార్యక్రమాలు తన పదేండ్ల పాలనలో చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారు సూచించారు. ఆ దిశగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి జైపాల్ యాదవ్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు వేడుకున్నారు. అంతకు ముందు పద్మావతి కాలనీ నుంచి గ్రామంలోని ప్రధాన వీధులగుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జోగు వీరయ్య, బాలకృష్ణ, నాయకులు పవన్, మల్లేష్, రవి, మానస గిరి, లక్ష్మి కస్న నాయక్, రంగయ్య, వసంత, జమీర్, లింగం, బిక్షపతి, జితేందర్ రెడ్డి, రాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



దశరథ్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ దే గెలుపు ఖాయమని సర్వేలు చెబుతున్న నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు వెల్లువలా కొనసాగుతున్నాయని కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని బాలాజీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రేకుల కుంట తాండాకు చెందిన పలువురు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు దశరథ్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆమనగల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా మంగళవారం ఆమనగల్ పట్టణంలోని 12వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి జైపాల్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు నేనావత్ పత్య నాయక్, సయ్యద్ ఖలీల్, జహంగీర్, తల్లోజు రామకృష్ణ, చుక్క



నిరంజన్ గౌడ్, వడ్డే వెంకటేష్, చలిచీమల సతీష్, నాగిళ్ళ జగన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోనాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొనుగోటి అర్జున్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇతర పార్టీల మాయమాటలకు మోసపోకుండా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్, వైస్ ఎంపీపీ జక్కు అనంత్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సరిత పంతు నాయక్, దోనాదుల కుమార్, బీఆర్ఎస్ నాయకులు కడారి రాజు, కంబాలపల్లి రవి పాల్గొన్నారు.



ఓటమి భయంతో ఇంటికే పరిమితమైన ఎమ్మెల్యే

ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలి

కాంగ్రెస్ కార్యదర్శి మైలారం ప్రదీఫ్‌కుమార్

నవతెలంగాణ-గండిపేట్



అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే గడప దాటకుండ ఇంటికే పరిమితమైన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రజలకు సమాధానం చెప్పాలని నార్సింగి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీఫ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజక వర్గంలో గత పది సంవత్సరాల నుంచి ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఇంటికే పరిమితం కావడం విడ్డూరంగా ఉందన్నారు. రాజేంద్రగనగర్‌లో హట్రిక్ ఎమ్మెల్యేగా చేప్పుకునే నాయకులు నార్సింగి మున్సిపాలిటీ, వట్టినాగులపల్లి గ్రామానికి ఎమ్మెల్యే నిధులను ఎన్ని ఖర్చు పెట్టారో చెప్పాలని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం వల్లే ప్రచారానికి ఇంటి నుంచి బయటకు రావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు వట్టినాగులపల్లి గ్రామానికి వస్తే అభివృద్ధిపై మాట్లాడి ఓట్లు అడగాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.



ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించుకుంటాం

నార్సింగి మార్కెట్ డైరెక్టర్ లక్ష్మీబాయ్

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్‌లో ప్రకాష్‌గౌడ్‌ను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీబాయ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ కార్పొరేషన్ గంధంగూడ నుంచి మారాఠీ సంఘం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండిపేట్ మండలంలోని దాదాపు 3 వందలకు పై మారాఠీ సంఘం ఓట్లు ఉన్నట్టు తెలిపారు. అభివృద్ధిని చూసి మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ప్రకాష్ గౌడ్‌కు మా మద్దతు ఉంటుందన్నారు. ఎమ్మెల్యేను మరాఠీ సంఘం తరుపున సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



'ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి దారుణం'

నవతెలంగాణ-గండిపేట్

బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ అన్నారు. మంగళవారం ఆయన మణికొండ మున్సిపాలిటీల్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ దాడులు మంచి పద్ధతి కాదన్నారు. వెంటనే నిందితుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంల్లో మణికొండ బీఆర్ఎస్ నాయకులు బుద్దోల్ శ్రీరాంలు, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో సర్థార్ వల్లబాయ్ పటేల్ జయంతి

నవతెలంగాణ-గండిపేట్



దేశ తొలి హెూం మంత్రి దేశాన్ని ఏక ఖండంగా తీర్చిదిద్దిన సమైక్యత స్ఫూర్తి సర్థార్ వల్లబాయ్ పటెల్ 148వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మణి కొండ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కొండకల్ల నరేందర్‌రెడ్డి సమక్షంలో పటెల్ చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీరప్ప, రాఘవరెడ్డి, నిర్సింగ్‌రావ్, నరసయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌ఛారీ, రవికాంత్ వినోద్, రాములు, దిలీప్, సతీష్, తదితరులు ఆపల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి అలుపెరుగని పోరాటం

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి
- ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తానని హామీ
- నియోజకవర్గంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్




కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా అలుపెరుగని పోరాటం చేస్తున్న తనను ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. గత 30 సంవత్సరాలుగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అలుపెరుగని ప్రజా పోరాటాలు చేస్తున్నట్టు ఆయన చెప్పుకొచ్చారు. గతంలో జరిగిన ఎన్నికలలో రెండుసార్లు ఆతి తక్కువ ఓట్లతో ఓటమి పాలైన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆచారికి ఆయన అభిమానులు, బీజేపీ నాయకులు పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు. పదవులకోసం పార్టీలు మారకుండా సిద్ధాంతాలకు కట్టుబడి ఐదు సార్లు ఓటమి పాలైన కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఆరవసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆయనను ఈసారి తప్పకుండా అత్యంత భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఓటర్లు ఆచారిని దీవించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కండె హరిప్రసాద్, మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాహుల్ సభను జయప్రదం చేయాలని కసిరెడ్డి పిలుపు

నవతెలంగాణ-ఆమనగల్

నేడు కల్వకుర్తి పట్టణంలో జరుగనున్న రాహుల్ గాంధీ విజయభేరీ సభను జయప్రదం చేయాలని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కల్వకుర్తి పట్టణ సమీపంలోని బీఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే సభలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం ఆయన కోరారు.



నవతెలంగాణ



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు

- బీజేపీ, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితులో లేరు..
- అవినీతి ప్రభుత్వాలను తరిమికొట్టాలి
- కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్
- కాంగ్రెస్‌లో చేరిన రావులపల్లి గ్రామ ఉప సర్పంచ్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-చేవెళ్ల

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంతో కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. మండల పరిధిలోని రావులపల్లి బీఆర్ఎస్ ఉపసర్పంచ్ పట్లోళ్ల ప్రకాష్‌రెడ్డి, 3వార్డు సభ్యులు కావలి సత్యనారాయణ, పెంటయ్యగౌడ్, యాదయ్య, మధు, మల్లేష్ దుర్గేష్, చాకలి రాంచెంద్రయ్య, బీజేపీ నాయకులు పల్లె గోపాల్‌గౌడ్, బీజేవైఎం గ్రామ అధ్యక్షులు రాందాస్‌గౌడ్, అరుణ్‌గౌడ్, వినయ్‌గౌడ్, శేఖర్‌గౌడ్, వివేక్‌గౌడ్, సాయిగణేష్‌లు కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీంభరత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. దేశంలో, రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వాలను తరిమికొట్టాలన్నారు. పార్టీ అధినేత్రి సోనియాగాంధీ అమలు చేసిన ఆరు గ్యారంటిలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ చైర్మెన్ చింపుల సత్యనారాయణరెడ్డి, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనినాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులసల్లి శ్రీనివాస్, నాయకులు తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ది చెప్తారు

- బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసిం హారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో టక్కరి రామిరెడ్డి కల్యాణ మండపంలో బీజేపీ మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షులు ఆనెగౌని అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు గాలికి వదిలేసిందని విమర్శించారు. ఉద్యోగాల నియామకాలు జరగడం లేదనీ దీంతో ఎంతో మంది నిరుద్యోగులు బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ వన్ టూ త్రీ ఫోర్ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి, లీకులు చేసి నిరుద్యోగ యువతతో ఆటాడుకుంటుందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం అనేక భూకంభకోణాలు జరుగుతున్నాయనీ, మద్యం ఏరులై పారుతోందన్నారు. బీజేపీ మహేశ్వరం నియో జకవర్గం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అది కారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ రాష్ట్ర కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి, నాయకులు తేరటి లక్ష్మణ్ ముదిరాజ్, ఎంపీపీ మంద జ్యోతి పాండు, ఎగిడీ సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, కొత్తగూడ సర్పంచ్ సాదా మల్లారెడ్డి, ఎంపీటీసీలు ఎల్లారెడ్డి, బక్క మల్లేష్, పద్మ పాండు, మాజీ వైస్ ప్రెసిడెంట్ పల్లె కృష్ణయ్యగౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి, సర్పంచ్ గౌర ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ విష్ణు, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీమ్ భారత్

నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీమ్ భారత్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడిపల్లి, మడికట్టు, సింగప్పగూడ, రామన్నగూడ, న్యాలట, పామేన, జాలగూడ, గుండాల, సాయిరెడ్డి తదితర గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వ హించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని కోరారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. నెల రోజులు కాంగ్రెస్ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పీఏసీఎస్ చెర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్దన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్ దవల్‌గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, ఆ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పీఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్, పాండు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, గోపాల్, సురేష్, పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- చిన్ననాటి జ్ఞాపకాలతో ఉల్లాసంగా గడిపిన పూర్వవిద్యార్థులు



నవతెలంగాణ-షాబాద్

షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-1988 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం కలుసుకుని, తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్న తనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికి మరిచిపోనిది, విడదీయరానిదని గుర్తుచేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రిత్యా ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఒక్క చోటికి రావడం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ రోజు ఎంతో సంతోషంగా ఉందంటూ, పూర్వ విద్యార్థులు సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డం రమేష్ గుప్త, సాయిరాంగుప్త, దర్పల్లి రాజుగౌడ్, జడల రవిగౌడ్, బస్వరాజ్, భీష్మచారి, సురేష్, మహేందర్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

టికెట్లు అమ్ముకునే పార్టీకి ఓట్లు వేస్తే.. రాష్ట్రాన్ని అమ్మేస్తారు

- కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- అన్నేబోయినపల్లి, సుద్దపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మాడ్గుల

టికెట్ల ఎంపికలో కాంగ్రెస్ పెద్ద ఎత్తున టికెట్లు అమ్ముకుంటుందని కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గురక జైపాల్ యాదవ్ ఆరోపించారు. టికెట్లు అమ్ముకునే పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్రాన్ని అమ్మేసే పరిస్థితులు నెల కొంటాయని ఈ సంద ర్భంగా ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం మండలంలోని అనెబోయిన్పల్లి, సుద్ధపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాడవాడాల తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కూడలిలలో ఏర్పాటు చేసిన సభలలో ఆయన మాట్లాడుతూ.. కల్వకుర్తిలో కాంగ్రెసుకు అభ్యర్థి లేరన్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ టికెట్‌ను ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే వంశీ చందురెడ్డికి రూ.15 కోట్లు అదేవిధంగా రికమండు చేసిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి రూ.6 కోట్ల చొప్పున మొత్తం 21 కోట్ల ఇచ్చి టిక్కెట్టు కొనేసినట్లు ఆయన ఆరోపించారు. విద్యాసంస్థలతో వ్యాపారం చేసుకునే కసిరెడ్డి నారాయణరెడ్డిని కేసీఆర్ రాజకీయ బిక్ష పెట్టి ఎమ్మెల్సీ చేసి గౌరవిస్తే నమ్మకద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారని అన్నారు. మూడు గంటల కరెంటు మాత్రమే ఇస్తామని, రైతుబంధు ఇవ్వొద్దని, చెబుతున్న కాంగ్రెస్‌ను గ్రామాల్లోకి వస్తే నిలదీయాలని ప్రజలను కోరారు. అధికార దాహంతో కాంగ్రెస్ దాడులకు ప్రేరేపిస్తుందని కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ కార్యకర్త చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదని కనీసం డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. గెలువని పార్టీలకు ఓట్లు వేస్తే ప్రయోజనం లేదన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే చేపట్టబోయే పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఏమి రెడ్డి జైపాల్ రెడ్డి గ్యార వెంకటయ్య, మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురమల సుభాష్, నిరంజన్, సర్పంచులు బొజ్జ రమేష్ రెడ్డి, అంబల్ల జంగయ్య గౌడ్, యాదిరెడ్డి, పోలే కళ యాదయ్య, కృష్ణారెడ్డి, లాలయ్య గౌడ్, సురమల సత్తయ్య, వెంకటేశ్వరరావు, ఉడతల చలమంద గౌడ్, పాలకూర్ల రాజు గౌడ్, జంగయ్య యాదవ్, అనిల్ జీ, సుర మల్ల చెన్నయ్య, వడ్డేమోని యాదయ్య, బందెల జగన్, కొప్పుల శేఖర్ గౌడ్, బన్నె వరుణ్, పులి కంటి మహేష్,సంజీవరెడ్డి, మూల జంగయ్య, మట్ట సత్యనారాయణ, తాటికొండ అంజయ్య, కొప్పుల జంగయ్య, నాగిళ్ల జంగయ్య, రవనంపల్లి నరసింహ, పోలే శ్రీశైలం, కొప్పుల పెద్దయ్య, బాలముని మల్లేష్, సుదనముని శేఖర్, తాటికొండ మల్లేష్, నాగిళ్ల లాలయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులున్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మండలం చిట్లపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదని కార్యకర్తలు పార్టీకి వెన్ను దన్ను అని ప్రతి కార్యకర్తకు సము చిత స్థానం కలిగిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను బల పరుస్తూ తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈడ్గీ నర్సింలు గౌడ్, మంగలి నవీన్ కుమార్, ఎండి వాజిద్, బుర్ర అంజి, బుర్ర కృష్ణయ్య, కుమ్మరి వెంకట్, రాములు, అబ్దుల్ రహీం, జోగు శ్రీశైలం, వడ్ల రాములు, ఫకీ రప్ప, శేఖర్, సాయప్ప, ఎండి మౌలానా తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'



- కాంగ్రెస్‌లోకి ఐనాపూర్ బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని టిఆర్ఆర్ నివాసంలో దోమ మండలం ఐనాపూర్‌నుండి బీఆర్ఎస్ నాయకులు నల్లసాయిలు, బోయిని రఘు, గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి రామ్మోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాడన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జహంగీర్, ఎండీ ఇమ్రాన్, ఎండీ హుస్సేన్, ఎండీ ఖదీర్, ఎండీ హుస్సేన్, ఎండీ ముఖ్తార్, మైనుద్దీన్, ఎండీ బషీర్, ఎండీ జిలానీ, ఎండీ మహబూబ్ జానీ, ఎండీ మౌలామ్ తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండానే సామాన్య జనం ధైర్యం





- పైలెట్ రోహిత్ రెడ్డి తల్లి, వికారాబాద్ జడ్పీటీసీ సభ్యులు ప్రమోదిని దేవి

నవతెలంగాణ-యాలాల

గులాబీ జెండానే సామాన్య జనం ధైర్యమని, సామాన్య జనం ధైర్యమే గులాబీ జెండాకు కొండత బలమని రోహిత్ రెడ్డి తల్లి, వికారాబాద్ జడ్పీటీసీ సభ్యులు ప్రమోదిని దేవి అన్నారు. యలాల మండలంలోని అన్నా సాగర్, భాణాపూర్, పగిడియాల్, బాగాయిపల్లి, గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. విఠల్ నాయక్ ఆధ్వర్యంలో భాణాపూర్‌లో ప్రమోదిని దేవికి గిరిజన మహిళలు సాంప్రదాయబద్ధంగా చాంటియాతో ఘనంగా సన్మానించారు. ఆమె గ్రామాల్లో గడపగడపకు వెళ్లి సీఎం కేసీఆర్ నేతృత్వంలో తన బిడ్డ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరించారు. సీఎం కేసీఆర్‌కు మూడోసారి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి రెండోసారి, అవకాశం కల్పించి బంపర్ మెజారిటీతో విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో తాండూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, బి. సాయిలు, సర్పంచులు బసిరెడ్డి, బాలి భాయి రవి కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యుల సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, కార్యకర్తలు, నాయకులు, మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు

- ఎమ్మెల్యే మహేష్ రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు





నవతెలంగాణ-పరిగి

సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి భారీ వలసలు పెరిగాయని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి పట్టణ కేంద్రంలోని కేఎంఆర్ నివాసంలో మండలం నారాయణ్‌పూర్‌కు చెందిన 9 మంది కాంగ్రెస్ నాయకులు, దోమ మండలంలోని దాదాపూర్ గ్రామం నుండి వార్డ్ మెంబర్ సత్యమ్మ, 30 మంది, దోమ మండలంలోని బుద్లాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు 100 మంది, పూడూరు మండలంలోని తుర్కనికేపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ప్రజలకు చెబుతూ కారు గుర్తుకు ఓటు వేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, నాయకులు మీర్‌మహిమూద్ అలి, ప్రవీణ్‌రెడ్డి, ప్రశాంత్, నరసింహులు, సురేష్, సురేష్, దనుష్, ఆంజనేయులు, ఎండీ. సమీర్, దాదాపూర్‌కు చెందిన అంజిలయ్య, రాములు, దస్తయ్య, వెంకన్న, అనంతయ్య, ఆనంద్, శ్రీనివాస్, కిష్టమ్మ, లావణ్య, శ్రీకాంత్, అశోక్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష



నవతెలంగాణ-శంషాబాద్

గ్రామపంచాయతీల పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వసంత లక్ష్మి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నివేదికను పంచాయతీ కార్యదర్శులు సమీక్షా సమావేశంలో వివరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య, అంతర్గత మురుగు కాలువలు నిర్వహణ, పల్లె ప్రకృతి వనాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యమూ చేయవద్దని క్రమం తప్పకుండా ప్రగతి రిపోర్టును అందించాలన్నారు.

ఆఫీస్ సబార్డినేట్ ఎండి ఖాసిం ఉద్యోగ విరమణ వీడ్కోలు

38 ఏండ్ల పాటు మండల పరిషత్ కార్యాలయంలో ఎండి ఖాసిం ఆఫీస్ సబార్డినేట్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఇందులో 33 ఏండ్లు శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఐదున్నర సంవత్సరాలు రాజేంద్రనగర్ మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించారు తన ఉద్యోగ కాలంలో 33 ఏండుల॰ పాటు శంషాబాద్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ఆయన 61 ఏండ్లలో ఆయన మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఇందులో భాగంగా ఎంపీడీవో మండల ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులు ఆయనకు సన్మానం చేసి వీడ్కోలు పలికారు. సుదీర్ఘకాలం పాటు మండల ప్రజాప రిషత్ కార్యాలయంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి మన్ననలు పొందారని పలువురు అభినందించారు. కార్యక్రమంలో పరిగి ఎంపీడీవో శేషగిరి శర్మ ఎంపీఓ ఉషా కిరణ్, ఏఈ యాదగిరిరెడ్డి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు జితేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండలం సురాయిపల్లికి చెందిన వార్డ్ మెంబర్ మద్దూరు చేన్నప్ప, మద్దూరు కేశవులు కాంగ్రెస్‌ను వీడి ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదని కార్యకర్తలు పార్టీకి వెన్ను దన్ను అని ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కలిగిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను బలపరుస్తూ తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరోత్తం రెడ్డి, సర్పంచ్ శిరీష రమేష్, సూరయి పల్లి గ్రామ అధ్యక్షులు రాములు, బాలరాజు, హనుమంతు, రమేష్, వెంకట్, రాములు తదితరులు పాల్గొన్నారు.

దోమ మండలంలో విజయ సంకల్ప యాత్ర



- కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ నేటి

నవతెలంగాణ-దోమ

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మడం లేదని రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి అన్నారు. మండల బీజేపీ అధ్యక్షులు శేరి రాంరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మైలారంలో 2వ రోజు మంగళవారం విజయ సంకల్పయాత్ర చేపట్టారు. యాత్రలో భాగంగా మైలారం వెంకటేశ్వర ఆలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మైలారం, గొడుగోనీ పల్లి, గూడూరు, ఎన్కేపల్లి, శివ రెడ్డిపల్లి, బాస్పల్లి, బొంపల్లి, గుముడాల్, దోర్నాలపల్లి, పాలేపల్లి, అయినాపూర్, దిర్సంపల్లి, దాదాపూర్, కొత్తపల్లి, దోమ గ్రామాల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ..బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై ప్రజలకు విశ్వాసం పోయిందన్నారు. బీజేపీతోనే పరిగి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. బొంపల్లిలోని శివాజీ విగ్రహానికి పూలదండ వేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కాటేన్ పల్లి అంజిలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య, జిల్లా కార్యదర్శి మోత్కూర్ కేశవులు, అసెంబ్లీ కన్వీనర్ రూప్‌ఖాన్ పేట్ సర్పంచ్ నరసింహ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మేకల యాదయ్య, ఆయా మండలాధ్యక్షులు మహిపాల్, కృష్ణయ్య, హనుమంతు, బాలరాజ్, మోర్చా అధ్యక్షులు రాజు, ఎస్సి మోర్చా అధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేషం, నర్సింలు, బీజెవైఎం ప్రధాన కార్యదర్శి మహేష్, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీవీ 9 రిపోర్టర్ పవన్ కుమార్ రెడ్డికి శైలేందర్ రెడ్డి పరామర్శ



నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలో గత శుక్రవారం టీవీ9 పవన్ కుమార్‌రెడ్డి తల్లి శకుంతల మృతిచెందింది. విషయం తెలుసుకొన్న పవన్ కుమార్ రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో హెచ్‌పీగ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి, అంజిబాబు, రాజేందర్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రక్తపు రాజకీయాలు సాగవు

- దుబ్బాక అభ్యర్థిపై కత్తిదాడి హేయం
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

ఎన్నికల్లో గెలవలేమని తేలిపోవడంతో కాంగ్రెస్ రక్తపు రాజకీయాలకు తెరలేపిందని తాండూరు ఎమ్మె ల్యే రోహిత్ రెడ్డి అన్నారు. తమ పార్టీ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నేత ఒకరు కత్తి తో దాడి చేయడాన్ని రోహిత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఘటనలో తమ పార్టీ అభ్యర్థికి తృటిలో ప్రా ణాపాయం తప్పిందని గుర్తుచేశారు. ప్రస్తుతం హైద రాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం సిగ్గు చేటని వ్యాఖ్యా నించారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల ను హత్య చేసి ఎన్నికల్లో గెలవాలి అనే కాంగ్రెస్ ఆలోచన విధానం గర్హనీయం అని అన్నారు. ప్రజల మనస్సులు గెలుచుకొని ఎన్నికల్లో గెలవాలి తప్ప ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను అడ్డుతొలగించుకొని గెలవాలని భావించడం దుర్మార్గమ న్నారు. నెత్తుటి రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పా లని విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న తెలం గాణలో ఆశాంతి సృష్టించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆందో ళన వ్యక్తం చేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నేత కత్తితో చేసిన దాడిని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఖండించకపోవడాన్ని రోహి త్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. కాంగ్రెస్ నెత్తుటి రాజకీయాలను తెలంగాణ ప్రజలు హర్షించబోరని అన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన 9వవార్డు కాంగ్రెస్ యువకులు





నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో పరిగి మున్సిపల్ పరిధిలోని 9వవార్డ్ కాంగ్రెస్‌కు చెందిన బాల్నగర్ రాజు, యువకులు పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మ హేష్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దోమ సాయిలు, దోమ శ్రీనివాస్, బ్యాగరి గోపాల్, దోమ కష్ణయ్య తదితరులున్నారు.

టీవీ9 పవన్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే కేయంఆర్ పరామర్శ



నవతెలంగాణ-దోమ

మండల కేంద్రానికి చెందిన పరిగి తాలూకా టీవీ9 రిపోర్టర్ పవన్ కుమార్ రెడ్డి తల్లి శకుంతల మృతిచెందింది. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దోమ గ్రామంలోని పవన్ కుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ కే.రాజిరెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లక్ష్మయ్య, కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా, వార్డ్ సభ్యులు బండి సాయిలు, బెస్త లక్ష్మణ్, మైను, డప్పు రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డప్పు శేఖర్, నాయకులు నీలి వెంకటయ్య, హెచ్.పీ గ్యాస్ డీలర్ విష్ణువర్ధన్ రెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాండూరు ప్రజల సంక్షేమమే నా లక్ష్యం

- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





నవతెలంగాణ-తాండూరు

తాండూరు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం బషీరాబాద్ మండలంలోని మైల్వార్, మైల్వార్ తాండా, కంసాన్ పల్లి, కంసాన్ పల్లితండా, ఎక్మాయి, మంతన్ గౌడ్, మంతన్ గౌడ్ తండా, ఇందర్చెడ్, నవాంగ్గి, గంగ్వార్, క్యాద్గిరా, జీవన్గి, బషీరాబాద్ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాదయాత్రను ఏకాంబరి ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి ప్రారంభించారు. రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని వేల కోట్ల నిధులతో తాండూరు పట్టణంతో పాటు ప్రతీపల్లె రూపురేఖలు మార్చిన ఘనత తనకే దక్కుతుందన్నారు. మీ ఆశీర్వాదంతో ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలిచి తాండూరు సత్తా చాటుతామన్నారు. మరొక్కసారి ఆశీర్వదించండి.. ఇంతకుమించి రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేను పార్టీ మారితే నేను కనబడితే రాళ్లతో కొట్టండి





- తాండూర్‌లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దేముల్

'నేను కాంగ్రెస్‌లో గెలిచి పార్టీ పదవుల కోసం డబ్బుల కోసం ఇతర పార్టీలోకి వెళితే నేను ఎక్కడ కనబడితే ఆ ప్రాంతంలో ఓటు వేసిన అభిమానులు రాళ్లతో కొట్టాలని' కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోట్లపల్లి, హన్మపూర్, గిర్మాపూర్, జయరాం తండా, ఒంటి మామిడి తాండ, ధరణి వాగుతాండ, బండమీదిపల్లి, సిద్ధన్నమడుగు తాండ, ఆత్కూర్ తాండ, ఆత్కూర్, ఇందూర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్‌లో గెలిచి, పార్టీ పదవుల కోసం, డబ్బుల కోసం పార్టీ మారిన వ్యక్తులకు ఓటర్స్ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. తాండూరు ప్రాంతంలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ధారాసింగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి, జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, తాండూర్ నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు మధులత, తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షులు లోంక నర్సింలు, ఏ బ్లాక్ సెక్రటరీ మినాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, మాజీ జడ్పీటీసీ అంజయ్య, పార్టీ నేతలు నారాయణరెడ్డి, కొమ్ము గోపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక అభ్యర్థిపై కత్తిదాడి హేయం



- మండల బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కోట్‌పల్లి

ఎన్నికలలో గెలవలేము అని తేలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ నెత్తుటి రాజకీయాలకు తెరలేపిందని మండల బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో సమావేశం నిర్వహించారు. సీనియర్ నాయకులు పతంగి పాండు మాట్లాడుతూ తమ పార్టీ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కాంగ్రెస్ నేత ఒకరు కత్తితో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఎన్నికలలో గెలిచేందుకు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం సిగ్గు చేటు వ్యాఖ్యానించారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను హత్య చేసి ఎన్నికలలో గెలవాలి అనే కాంగ్రెస్ ఆలోచన విధానం గర్హనీయం అని అన్నారు. ప్రజల మనస్సులు గెలుచుకొని ఎన్నికలలో గెలవాలి తప్ప ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను అడ్డుతొలగించుకొని గెలవాలని భావించడం దుర్మార్గమన్నారు. నెత్తుటి రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఆశాంతి సృష్టించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నెత్తుటి రాజకీయాలను తెలంగాణ ప్రజలు హర్షించబోరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అమర్నాథ్ రావు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి లాలప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనిల్ దొర, నారాయణ, మండల కో ఆప్షన్ నెంబర్ హైమద్, సొసైటీ డైరెక్టర్ ఏ వీరేశం, సీనియర్ నాయకులు నక్కల బందయ్య, సదానందం,రవి గౌడ్, ఉపసర్పంచ్ రియాజ్, సమ్మప్ప, మైనార్టీ నాయకుడు సయ్యద్ అన్వర్, మగ్బుల్, కావలి వెంకటేష్ గుజ్జరి నర్సింలు బండి ప్రేమ్ పీటర్, తాహెర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి భార్య ఆర్తి రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

అన్ని వర్గాల మద్దతుతో తాండూరులో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి భార్య ఆర్తి రెడ్డి అన్నారు. మంగళవారం తాండూర్ పట్టణ కేంద్రంలో తాండూరు పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం మహిళలతో ఎమ్మెల్యే సతీమణి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తాండూరు

ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలిపించాలని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కోరారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి మద్దతుగానే బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఇందూర్ గ్రామ ఎంపీటీసీ పటేల్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలపాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడిగా కాలే సురేందర్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడిగా కాలే సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముత్తె రగల్ల ప్రభాకర్‌లను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం నియామక పత్రాలను అందజేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కట్టెల మల్లేశం మాట్లాడుతూ ఈ దేశానికి పూలే, అంబేద్కర్ ఆలోచన విధానమే శరణ్యం అన్నారు. సమైక్య జీవనం సాగిస్తున్న దేశ ప్రజానీకాన్ని మనువాదం ముక్కలు చెక్కలుగా విభజించి అంతరాలను సృష్టించిందన్నారు. కుల వర్గ వ్యవస్థల ద్వారా నూటికి 90 శాతం ప్రజానీకం అణచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలోని కుల వ్యవస్థ మనిషిని మనిషిగా చూడలేని దుర్మార్గమైన వ్యవస్థ అన్నారు. అంబేద్కర్ తన జీవిత కాలమంతా ఈ కుల నిర్మూలన కోసం పనిచేశారని, అది జరిగిన నాడే దేశ ప్రజలు ఐక్యమత్యమై దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. కానీ దేశంలోని దేశంలోని మనువాదులు కులం కుళ్ళును మరింత పెంచి ఎప్పటికప్పుడు సమాజాన్ని విడగొట్టే కుట్రలు వేగవంతం చేశారని తెలిపారు. దీని వలన దేశం మరింత అధోగతి పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపించిన సమ సమాజం కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నతల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎంపల్లి క్రాంతికుమార్, చించల్‌పేట్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు దుర్గయ్య, మోమిన్‌పేట్ మండల నాయకులు రాముగుల్ల ప్రవీణ్ కుమార్, ఎల్కతల గ్రామం మాజీ అధ్యక్షుడు తలారి రమేష్, కొత్తగడి అంబేద్కర్ సంఘం నాయకులు యం.ఆనంద్ కుమార్, ఎ.వెంకటేష్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, ప్రవీణ్, భరత్, అనంత రాములు, చించల్ పేట్ గ్రామ నాయకులు దేవదాస్, మల్లేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి కరెంట్ ఆఫీస్‌లో ఏసీబీ రైడ్

- రూ. 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏడీఈ అసిస్టెంట్

నవతెలంగాణ-మియాపూర్

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి కరెంట్ ఆఫీసులో ఏసీబీ అధికారులు మంగళవారం రైడ్ నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ వ్యక్తి నుంచి రూ.20వేలు లంచం తీసుకున్న ఏడీఈ రాము అసిస్టెంట్ సోమ్‌నాథ్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ కె.వీరభద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం నానక్‌రాంగూడలోని ఒక ఇంటిలో డబల్ ఫేజ్ కోసం ఏడీఈ రాము వినియోగదారుడి నుంచి రూ.30వేలు లంచం డిమాండ్ చేశాడు. వినియోగదారుడు రూ.20 వేలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. అనంతరం బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. మంగళవారం కరెంట్ ఆఫీసులో సోమ్‌నాథ్‌కు బాధితుడు రూ.20వేలు ఇస్తుండగా ఏబీసీ అధికారులు పట్టుకున్నారు. అలాగే సోమ్‌నాథ్ డెస్క్‌లో లభించిన మరో రూ.లక్షను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లంచం డిమాండ్ చేసిన ఏడీఈ రాముతోపాటు డబ్బులు తీసుకున్న ఏడీఈ అసిస్టెంట్ సోమ్‌నాథ్‌లను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

బీఆర్ఎస్ గడపగడపకూ ప్రచారం

- మంచిరెడ్డి విజయం ఖాయం
- బీఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షులు కందాడ సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఇం టింటికి ప్రచారంలో భాగంగా మై హోమ్స్, వెం కటాద్రి టౌన్‌షిప్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువజన విభాగం ఉపాధ్యక్షుడు కం దాడ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ మరోసారి మం చిరెడ్డి విజయం ఖాయం అన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ మర్రి కృష్ణారెడ్డి, 8వార్డు అధ్యక్షులు కందాడ నరేందర్ రెడ్డి, ప్రధాన కార్య దర్శి రమేష్, ఇబ్రహీప ట్నం యువ నాయకుల మర్రి తిరుమల్ రెడ్డి, మర్రి రవీందర్‌రెడ్డి, ఎల్మటి చెంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాట్న శ్రీనివాస్, మై హోమ్స్ అధ్యక్షులు కళ్లెం బుచ్చి రెడ్డి, కార్యకర్తలు మ హేష్, సురేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడితే ఖబడ్దార్



- మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దేముల్

బీఆర్ఎస్ నాయకులు కత్తి పట్టాలనుకుంటే పెద్దేముల్ నుండి మొదలు పెడితే కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వరకు వెళ్లవలసి వస్తుందని పెద్దేముల్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దుబ్బాకలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై కత్తితో దాడి ఖండిస్తూ మండల అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై. నర్సింలు, మాజీ సర్పంచ్ కిషన్ రావు, పార్టీ సీనియర్ నేత నరేష్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కడప, కర్నూల్ వంటి ప్రాంతాలలో ఘర్షణలు జరిగే విధంగా తెలంగాణలో ఇలాంటి సంఘటనలు జరగడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ ఓటమి భయంతోనే ఇలాంటి దాడులకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు డివై. ప్రసాద్, మండల యూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, (బంగ్లా రఘు), కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ షుబ్లీ, నల్ల వెంకటరెడ్డి, శ్రీనివాస్, నాయకులు ఉపేందర్, మాధవ్ రెడ్డి,విఠల్, కొండూరు మాణిక్యం, చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి'



నవతెలంగాణ-బంట్వారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ భారీ మెజార్టీతో గెలిపించాలని మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.మల్లేశం సోమవారం మండల కేంద్రంలోని హను మాన్ మందిరంలో పూజలు నిర్వహించి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ గ్రామ సీనియర్ నాయకులు సిరంపురం అనంతయ్య, ఎర్రఅనంతి, శాంత్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా మంగళవారం భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించుకునే జాతీయ ఐక్యత దినోత్సవంలో భాగంగా పోలీసు సిబ్బంది, ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్పీ శేఖర్‌గౌడ్, సీఐలు రాజేందర్ రెడ్డి,రాంబాబు, ఎస్ఐలు అబ్దుల్ రావు ఫ్, అరవింద్, వేణు గోపాల్‌గౌడ్, కాశీనాథ్, మధుసూదన్ రెడ్డి, అధికారులు తదితరులున్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేక కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి




- డీసీసీబీ డైరెక్టర్. రవీందర్ గౌడ్, తాండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పటేల్ ఉమాశంకర్

నవతెలంగాణ-తాండూర్ రూరల్

రాజకీయంగా ఎదుర్కోలేక ప్రత్యర్థులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై కత్తితో దాడికి పాల్పడ్డారని డీసీసీబీ డైరెక్టర్ రవీందర్ గౌడ్, తాండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పటేల్ ఉమాశంకర్ అన్నారు. మంగళవారం భవాని ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక ప్రత్యర్థులు దాడికి పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాంటి వారిపైన ఎన్నికల కమిషన్‌చర్యలు తీసుకోవాలన్నారు. మూడోసారి రాష్ట్రంలో కేసీఆర్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సంఘం ఉపాధ్యక్షులు శంషుద్దీన్ బీసీ సెల్ మండలాధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ రామలింగారెడ్డి, చెంగోల్ మాజీ ఎంపీటీసీ వెంకటేశం, నాయకులు వీరేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి యాదప్ప, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'రక్తదానం అభినందనీయం'



నవతెలంగాణ-తాండూరు

రక్తదానం అభినందనీయమని తాండూరు డీఎస్పీ శేఖర్‌గౌడ్ అన్నారు. మంగళవారం తాండూర్‌లోని కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా తాండూర్ సబ్ డివిజన్ వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో పోలీసు అధికారులు, యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వా రికి తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్, రూరల్ సీఐ రాంబా బు, టౌన్ సీఐ రాజేందర్‌రెడ్డి సర్టిఫికెట్స్ అందజేశారు. పోలీసు అధికారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

